# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 379 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం 11-3 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.





# గ్రూప్-1 ఫలితాలు విడుదల..

## 24 వరకు రీకౌంటింగ్‌కు అవకాశం

హైదరాబాద్,మార్చి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణ గ్రూప్-1 పరీక్షల ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. మెయిన్స్ పరీక్షల ప్రొవిజనల్ మార్కులను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. టీఎస్‌పీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులు లాగిన్ వివరాలతో మార్కులు చూసుకోవచ్చని పేర్కొంది. ప్రొవిజనల్ మార్కులను టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా

-మిగతా 2 లో



# 12నుంచి అసెంబ్లీ సమావేశాలు

## తొలిరోజు గవర్నర్ ప్రసంగం

## అధికారులతో సమీక్షించిన సీఎస్ శాంతికుమారి

హైదరాబాద్,
ఈ నెల 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిజష్టుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై

-మిగతా 2 లో



## కెనడా నూతన ప్రధానిగా

# మార్క్ కార్నీ

భారత్‌తో సంబంధాలు

## పునరుద్ధరణకు పెద్దపీట

న్యూఢిల్లీ,
కెనడా లిబరల్ పార్టీ దేశ తదుపరి ప్రధానమంత్రిగా మార్క్ కార్నీని అత్యధిక మెజారిటీతో ఎన్నుకుంది. జస్టిన్ ట్రూడో స్థానంలో మార్క్ కార్నీని ఎన్నుకున్నారు. తుది లెక్కల ప్రకారం, లిబరల్ పార్టీ నాయకత్వ ఓట్లలో పోలైన బ్యాలెట్లలో కార్నీ 85. 9శాతంసాధించి గెలిచారు.

-మిగతా 2 లో

## కేసీఆర్‌ను కుర్చీల్లోంచి

# దించింది నేనే



## కేసీఆర్‌కు అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేదు

- పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు సున్నా రావటానికి కారణం నేనే
- కిషన్‌రెడ్డికి నిధులు తెచ్చే సత్తా లేదు
- తెలంగాణ కోసం ఎన్నిసార్లూ అయినా ఢిల్లీకి వెళ్తా
- చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,మార్చి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండుసున్నా రావటానికి తానే కారణమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలతో దాడి చేశారు. కేసీఆర్‌ను ఓడించి సీఎం కుర్చీలో నుంచి దింపింది తానే

-మిగతా 2 లో



# ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై చర్చకు పట్టు

## దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఇదే సమస్య

## లోక్‌సభలో ప్రస్తావించిన విపక్షనేత రాహుల్

న్యూఢిల్లీ,
ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై పార్లమెంట్ ఉభయసభల్లో చర్చకు కాంగ్రెస్ పట్టుబట్టింది. దేశంలో ఆందోళను జరుగుతున్నాయని, దేశ వ్యాప్తంగా ఆందోళనలు రావడమే కాక, ప్రశ్నలు తలెత్తుతున్నాయని దీనిపై లోక్‌సభలో చర్చలు జరగాలని లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ జాబితాలపై చర్చలు జరిగాలని

-మిగతా 2 లో

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల కోసం నామినేషన్

- నామినేషన్లు వేసిన విజయశాంతి తదితరులు
- సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు
- బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన దాసోజ్ శ్రవణ్



హైదరాబాద్,మార్చి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఎమ్మెల్యేల కోటాలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఆ పార్టీ నేతలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి

-మిగతా 2 లో



# తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయ్

- అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరం
- అబద్ధాలతో పాలనను సాగించలేం
- ఫార్ములా కేసులో మళ్లీ నోటీసులు వచ్చే అవకాశం : కేటీఆర్

హైదరాబాద్,మార్చి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
అబద్ధాలతో పాలన ఎక్కువకాలం సాగించలేమని.. దానిని ప్రజలు గ్రహించినప్పుడు మూల్యం తప్పదని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు రాబోతున్నాయని తెలిపారు.

-మిగతా 2 లో



## నేను ఎవరి సింపతీ మీద

# రాజకీయాల్లోకి రాలేదు


- రాజకీయంగా ఫైట్ చేస్తా
- త్వరలో సినిమాల్లో కూడా నటిస్తున్నా : జగ్గారెడ్డి

హైదరాబాద్,
:తాను సింపతీ మీద రాజకీయాల్లోకి రాలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు. సోమవారం ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ... రాజకీయాల్లో ఫైట్ చేస్తానని..

-మిగతా 2 లో

## ప్రణయ్ హంతకుడికి

# ఉరిశిక్ష



- ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు
- సుభాష్‌శర్మకు ఉరిశిక్ష.. మిగిలిన వారికి యావజ్జీవ శిక్ష

నల్గొండ,మార్చి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పెరుమాళ్ల ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పును సోమవారం నల్లగొండ కోర్టు వెల్లడించింది. ఏ2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. నిందితులు అందరికీ యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ ఎస్సీ, ఎస్టీ సెషన్స్ రెండో అదనపు న్యాయ స్థానం కీలక తీర్పు వెలువరించింది. 302, 120 ఐపీసీ, 109, 1989 సెక్షన్ ఐపీసీ ఇండియన్ ఇండియన్ ఆర్మ్ యాక్ట్ 1959 ప్రకారం శిక్ష విధించింది.

-మిగతా 2 లో

# కేసీఆర్‌ను కుర్చీల్లోంచి దించింది తానే

(మొదటి తరువాయి)

అన్నారు రేవంత్. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా వచ్చిందంటే కారణం తానేనని కేటీఆర్ గుర్తించాలని చెప్పారు. స్టేటస్ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు.. అసలు కేటీఆర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు? అని ప్రశ్నించారు. అధికారం పోయిందనే అక్కసుతో కేటీఆర్ మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ది అసెంబ్లీకి వచ్చే స్థాయి కాదన్నారు. క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరు. కేసులకు భయపడితే క్రైమ్ చేయరు. అందుకే కేటీఆర్ భయపడను అంటున్నారంటూ రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేటీఆర్ గురించి మాట్లాడడం కూడా అనవసరం అంటూ ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి నేనే మెట్రో తెచ్చానంటున్నారు.. కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుంది? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణకు కిషన్‌రెడ్డి నిధులుతెస్తే సన్మానం చేస్తానని చెప్పారు. కనీసం అఖిలపక్ష భేటీకి కిషన్‌రెడ్డి రాలేదని రేవంత్ విమర్శించారు. కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి నిధులు తెస్తే వద్దంటామా..? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రింగ్ రోడ్డు అంటే రింగ్ ఉండాలి కదా.. మరి సగం ఇచ్చి రింగ్ అని ఎలా అంటారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర సమస్యలపై ఉమ్మడి పోరాటం కోసం అఖిలపక్షం పెడితే బీజేపీ వాళ్లు రాలేదు.. కేసీఆర్ ఏమైనా అంటారనే కిషన్ రెడ్డి ఆ సమావేశానికి రాలేదేమో అని సీఎం రేవంత్ అన్నారు. అన్ని రాష్ట్రాలను బీజేపీ సమానంగా చూడటం లేదని సీఎం రేవంత్ ఆరోపించారు. బుల్లెట్ ట్రైన్ గుజరాత్ ఇచ్చారు.. తెలంగాణ ఎందుకు ఇవ్వడం లేదని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ కడుతున్న పన్నులు ఎంత .. తిరిగి కేంద్రం కేటాయించిన నిధులు ఎంత..? చర్చకు వస్తానంటే సీఎంగా తాను, భట్టి చర్చకు రావడానికి సిద్ధమని కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 99 సార్లయినా ఢిల్లీవెళ్తా నని చెప్పారు. తాను ఢిల్లీకి వెళ్లడం వల్లనే హైదరాబాద్‌లో అభివృద్ధి కావాల్సిన క్లియరెన్స్ వచ్చిందని రేవంత్ చెప్పారు. పట్టభద్రుల ఎన్నికల్లో అసలు పోటీ చేయకుండా తప్పించుకున్నది బీఆర్ఎస్ కాదా..? అని రేవంత్ ప్రశ్నించారు. హరీశ్ రావు లాంటి వాళ్ళు దొంగ దెబ్బ తీశారని సీఎం చిట్‌చాట్‌లో కామెంట్ చేశారు. మందకృష్ణ మాటలు బీజేపీ మాటలుగా కొట్టిపడేశారు. ఏపీలో అసలు వర్గీకరణే మొదలుకాలేదని తిప్పికొట్టారు. గతంలోనే పూర్తిచేసి ఉంటే ప్రమాదం జరిగేదికాదు.. చావులను కూడా రాజకీయాలకు వాడుకుంటున్నారని రేవంత్ విమర్శించారు.

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల కోసం నామినేషన్

(మొదటి తరువాయి)

విక్రమార్క,పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అట్టహాసంగా నామినేషన్ల కార్యక్రమం సాగింది. వీరికి సిఎం సహా మంత్రులు సంతకాలు చేశారు. మరోవైపు సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం నామపత్రాలు దాఖలు చేశారు. సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శాసనసభలో ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి కాంగ్రెస్‌కు 4, భారాసకు ఒకటి దక్కనున్నాయి. తమకు వచ్చే నాలుగులో ఒక సీటును పొత్తు ధర్మం ప్రకారం సీపీఐకి హస్తం పార్టీ కేటాయించింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీపీఐతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుని కొత్తగూడెం సీటును కేటాయించింది. అప్పుడు తమకు రెండు అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని సీపీఐ పట్టుబట్టింది. కానీ కొత్తగూడెం ఒకటే ఇచ్చి భవిష్యత్తులో ఎమ్మెల్సీ సీటు ఇస్తామని కాంగ్రెస్ సీపీఐకి హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సీటును కేటాయించింది. ఇకపోతే బిఆర్ఎస్ నుంచి దాసోజ్ శ్రవణ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట కెటిఆర్, హరీష్ రావు, తలసాని శ్రీనివాసయాదవ్ తదితరులు వచ్చారు. మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి తదితరులు కూడా హాజరయ్యారు. దాసోజు గతంలో గవర్నర్ కోటాలో నియిమితులయినా గవర్నర్ ఆలస్యంతో ఆగిపోయింది.ఐదుసీట్లకు ఐదుగురే నామినేషన్లు వేయడంతో ఏకగ్రీవం కానున్నాయి. ఎన్నికలు నిర్వహించే అవకాశం రాకపోవచ్చు. ఇదిలావుంటే అసెంబ్లీలో ప్రస్తుతమున్న ఎమ్మెల్యేల బలం ప్రకారం కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీ సీట్లు దక్కనున్నాయి. అయితే పొత్తులో భాగంగా ఒక ఎమ్మెల్సీ సీటును సీపీఐకి కేటాయించింది. ఒక్క ఎమ్మెల్సీకి 21 మంది ఎమ్మెల్యేల ఓట్లు అవసరం. ఇదిలా ఉంటే.. ఎమ్మెల్సీ టికెట్ మాజీ ఎంపీ విజయశాంతికి దక్కడం చర్చనీయాంశంగా మారింది. తొలి నుంచి ఎమ్మెల్సీ రేసులో రాములమ్మ పేరు లేదు. చివర్లో అనూహ్యంగా ఆమె పేరు తెరపైకి వచ్చింది. విజయశాంతి నేరుగా ఢిల్లీలోనే పార్టీ అగ్రనేతలతో చర్చలు జరిపి ఎమ్మెల్సీ టికెట్ సాధించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కోసం టికెట్ త్యాగం చేసిన వారికి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలో పార్టీ హైకమాండ్ ప్రియారిటీ ఇచ్చింది. పార్టీ ఆదేశాల మేరకు అద్దంకి దయాకర్ తుంగతుర్తి అసెంబ్లీ టికెట్ వదులుకోగా.. విజయ శాంతి మెదక్ ఎంపీ టికెట్ రేసు నుంచి తప్పుకున్నారు. ఈ క్రమంలోనే వీరి త్యాగాలను గుర్తించిన అధిష్టానం.. ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చింది. సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యంను ఆ పార్టీ ప్రకటించింది. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించిన తర్వాత ఆయన పేరును రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రకటించారు.

# తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయ్

(మొదటి తరువాయి)

అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం నాడు నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తమకు ఉన్న బలంతోనే ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేస్తున్నామని తెలిపారు. అప్పుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పదేపదే అబద్ధాలు చెబుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇంకా ఎన్నేళ్లు అబద్ధాలు చెబుతారని రేవంత్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల తీరు కూడా అబద్ధాలు, బుకాయింపులతోనే సాగుతుందని ఆరోపించారు. ఫార్ములా ఈ కార్ రేసులో మళ్లీ తనకు నోటీసులు ఇస్తారని అభిప్రాయపడ్డారు. ఈ నెల 16వ తేదీన అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టి.. 17వ తేదీన తనకు నోటీసులు ఇస్తారని అన్నారు. తనను విచారణకు పిలిచి నాటకాలు ఆడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్ రేసు ముమ్మాటికీ లొట్టపీసు కేసే అని పునరుద్ఘాటించారు. ఫార్ములా ఈ కార్ రేసుకు రూ.45 కోట్లు ఖర్చు చేస్తే తప్పు అని అన్నారని కేటీఆర్ అన్నారు. మరి అందాల పోటీలకు రూ.200 ఖర్చు ఎలా చేస్తారని ప్రశ్నించారు. మిస్ వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి ఏం లాభం వస్తుందని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఈ మొగోడు ఒలింపిక్స్ పెడతానంటున్నాడని.. అందుకు రూ.లక్ష కోట్లు అవసరమవుతాయని తెలిపారు. బీసీలపై అంత ప్రేమ ఉంటే ఢిల్లీలో జంతర్ మంతర్‌లో కూర్చొని ఆమరణ దీక్ష చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమీషన్లు తీసుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. కాంట్రాక్టర్లు భయపడి 20 శాతం తక్కువ చేసి చెబుతున్నారని తెలిపారు.

## నేను ఎవరి సింపతీ మీద రాజకీయాల్లోకి రాలేదు

(మొదటి తరువాయి)

త్వరలో సినిమాల్లోకి రానున్నట్లు ప్రకటించారు. అతి త్వరలో ఒక ప్రేమ కథ చిత్రంలో ప్రత్యేక పాత్ర పోషించనున్నట్లు ఆఫ్ ది రికార్డ్‌లో ఆయన వెల్లడించారు. సినిమాలో మాఫియాను ఎదురించి ఆడపిల్ల పెళ్ళి చేసే వ్యక్తి అతనే జగ్గారెడ్డి అని అన్నారు. ఈ మధ్య కాలంలో ఓ వ్యక్తి తన దగ్గరకు వచ్చి ఒక కథ ఉంది అని చెప్పారన్నారు. 'ఆ కథలో మీ పాత్ర ఉందని అన్నారు. ఆ సినిమాలో నటిస్తా అని చెప్పాను. ఈ కథలో నా ఒరిజినల్ క్యారక్టర్ కూడా ఉండబోతుంది. ఈ ఉగాదికి సినిమా కథ విని.. వచ్చే ఉగాదికి సినిమా పూర్తి చేస్తాం. పీసీసీ, సీఎం అనుమతి తీసుకొని నటిస్తాను' అని వెల్లడించారు. ఇక సినిమా పేరును కూడా ప్రకటించేశారు జగ్గారెడ్డి. అదే 'జగ్గారెడ్డి...వార్ ఆఫ్ లవ్' అనే టైటిల్‌ను ఖారారు చేసినట్లు తెలిపారు. ఇక రాజకీయ అంశాలపై మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక చూసి మైండ్ బ్లాక్ అయిందన్నారు. తాను రాజకీయంగా షాక్‌లో ఉన్నట్లు తెలిపారు. తన షాక్‌కు కాలం సమాధానం చెబుతుందన్నారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు జట్టి కుసుమ అని తెలిపారు. అనుకోకుండా ఢిల్లీకి తెలంగాణ నుంచి నేతలు రాలేదన్నారు. 2017లో రాహుల్ గాంధీ సంగారెడ్డి సభను తానే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాటి కష్టాలు పరిణామాలు చెప్పాలని అనుకున్నానని.. దానిపై రాహుల్ గాంధీని కలిసేందుకు ఢిల్లీకి వచ్చినట్లు వెల్లడించారు. రాహుల్ గాంధీని సమయం అడిగానని అన్నారు. కుసుమకు ఎమ్మెల్సీ ఇవ్వాలని పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, డిప్యూటీసీఎం భట్టి విక్రమార్కకు చెప్పానన్నారు. తాను ఢిల్లీకి వచ్చి కుసుమ అంశం మాట్లాడాలని అనుకున్నానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ అంశాన్ని ముందే చెప్పినట్లు తెలిపారు. తాను ఢిల్లీకి వచ్చినప్పుడు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ,కేసీ వేణుగోపాల్ లేరని జగ్గారెడ్డి వెల్లడించారు.

## ప్రణయ్ హంతకుడికి ఉరిశిక్ష..

(మొదటి తరువాయి)

శిక్ష తగ్గించాలని న్యాయమూర్తిని ఈ సందర్భంగా నేరస్తులు వేడుకున్నారు. హార్ట్ పెషేంట్, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, చిన్న పిల్లలు ఉన్నారని కొందరు నేరస్తులు న్యాయ స్థానానికి తెలిపారు. ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ.. అయితే ఏ2 సుభాష్ శర్మకు నల్గొండ కోర్టు ఉరిశిక్ష విధించింది. ప్రణయ్ హత్యలో సుభాష్ శర్మ కీలకపాత్ర పోషించాడు. సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ నల్గొండ కోర్టు తీర్పు వెలువరించింది. ఇప్పటికే జైల్లో ముగ్గురు నిందితులు శిక్ష అనుభవిస్తున్నారు. ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ ఇచ్చి ప్రణయ్‌ను అమృత తండ్రి హత్య చేయించాడు. ఏడుగురితో ఓ గ్యాంగ్‌ను అస్గర్ అలీ ఏర్పాటు చేశాడు. గుజరాత్ మాజీ హెూంమంత్రి హరెన్ పాండ్యా హత్య కేసులో నిందితులతో కలిపి అస్గర్ అలీ గ్యాంగ్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కాగా.. పెరుమాళ్ల ప్రణయ్ హత్యకేసులో నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్‌కోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2018 సెప్టెంబర్ 14వ తేదీన హత్యకు ప్రణయ్ గురయ్యాడు. గర్భవతిగా ఉన్న భార్య అమృతను నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని ఆస్పత్రికి తీసుకువెళ్లి.. తిరిగి వస్తుండగా.. దుండగులు ప్రణయ్‌పై కత్తులతో దాడి చేసి హతమార్చారు. తన కూతురిని కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్షతో సుఫారీ గ్యాంగ్‌తో ప్రణయ్‌ను మారుతీరావు హత్య చేయించాడు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసుశాఖ అన్ని కోణాల్లో విచారణ పూర్తిచేసి 1600పేజీల్లో చార్జిషీట్ నివేదికను రూపొందించింది. అప్పటి ఎస్పీ ఏవీ రంగనాథ్ పర్యవేక్షణలో విచారణ పూర్తిచేసి హత్యకేసుల్లో ఎనిమిది మంది నిందితుల పాత్ర ఉందని నిర్ధారించి, 2019 జూన్ 12 వ తేదీన చార్జిషీట్ దాఖలు చేయగా నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్ కోర్టు విచారణ మొదలుపెట్టింది. సుమారు 5సంవత్సరాల 9నెలల కాలం పాటు విచారణ కొనసాగగా, పోలీస్ శాఖ సమర్పించిన చార్జిషీట్ నివేదిక, పోస్టుమార్టం రిపోర్టు, సైంటిఫిక్ ఎవిడెన్స్‌లతో పాటు సాక్షులను న్యాయస్థానం విచారించి తుది తీర్పును ఈరోజు రిజర్వు చేసింది. ప్రణయ్ హత్యకేసులో ఏ1 తిరునగరు మారుతీరావు, ఏ2 బీహార్‌కు చెందిన సుభాష్‌శర్మ, ఏ3 అజ్గర్‌అలీ, ఏ4 అబ్దుల్‌బారీ, ఏ5 ఎం.ఏ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్‌కుమార్, ఏ7 శివ, ఏ8 నిజాం నిందితులుగా పోలీసులు కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో పేర్కొన్నారు. ప్రధాన నిందితుడు మారుతీరావు(ఏ-1) 2020 మార్చిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసులో నిందితుల పాత్రపై సాక్ష్యాధారాలను పరిగణించి శిక్ష ఖరారు చేస్తూ న్యాయస్థానం వెల్లడించింది. సుభాష్‌శర్మ (ఏ-2), అస్గర్‌అలీ(ఏ-3) విచారణ ఖైదీలుగా ఉన్నారు. మిగిలిన ఐదుగురు నిందితులు బెయిల్‌పై విడుదలై కోర్టు విచారణకు హాజరవుతున్నా విషయం తెలిసిందే.

# గ్రూప్-1 ఫలితాలు విడుదల..

(మొదటి తరువాయి)

వెంకటేశం విడుదల చేశారు. ఈ నెల 24వరకు రీకౌంటింగ్‌కు అవకాశం కల్పిస్తున్నామని.. రూ.1000 చెల్లించి రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని టీజీపీఎస్సీ తెలిపింది. ఇక రీకౌంటింగ్ అనంతరం జనరల్ ర్యాంక్స్ జాబితాను ప్రకటించనున్నట్లు పేర్కొంది. 563 పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్సీ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. గతేడాది అక్టోబర్ చివరివారంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగ్గా.. 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు.

# 12నుంచి అసెంబ్లీ సమావేశాలు

(మొదటి తరువాయి)

చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు. 15న గవర్నర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తూ, గౌరవ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బ్జడెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, జయేష్ రంజన్, రవి గుప్తా, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, శైలజా రామయ్యర్, సంజయ్ కుమార్, దాన కిషోర్, శ్రీధర్, ఎస్.ఎ.యం. రిజ్వీ, కార్యదర్శులు యోగితా రాణా, లోకేష్ కుమార్, క్రిస్టినా జెడ్ చోంగ్తు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, రఘునందన్ రావు, అనితా రామచంద్రన్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## కెనడా నూతన ప్రధానిగా మార్క్ కార్నీ

(మొదటి తరువాయి)

జస్టిన్ ట్రూడో స్థానంలో కార్నీ బాధ్యతలు స్వీకరించి, కొంత కాలం మాత్రమే ఆ పదవిలో ఉంటాడు. ఎందుకంటే కెనడాలో అక్టోబర్ నాటికి ఎన్నికలు నిర్వహించాలి. విజయోత్సవ సభలో కార్నీ మాట్లాడుతూ ట్రంప్ నేతృత్వంలోని యునైటెడ్ స్టేట్స్(యుఎస్) కెనడాను నియంత్రణ సాధించేందుకు ప్రయత్నిస్తోందని హెచ్చరించారు. ఈ ప్రయత్నాన్ని తిప్పికొట్టాలని తెలిపారు. యుఎస్ కెనడా వనరులను, నీటిని, భూమిని, దేశాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. కెనడియన్ కార్మికులు, కుటుంబాలు, వ్యాపారాలపై ట్రంప్ దాడి చేస్తున్నారని మండిపడ్డారు. మార్క్ కార్నీ భారత్-కెనడా సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో దెబ్బతిన్న సంబంధాలను తిరిగి పునరుద్ధరిస్తానన్నారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఆవిధంగా కృషి చేయడానికి ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. న్యూఢిల్లీతోనే కాకుండా సారూప్యత కలిగిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. భారత్‌పై తన వైఖరిని ఇదివరకే ఓ ఇంటర్వ్యూలో ఆయన స్పష్టంచేసిన విషయం తెలిసిందే. తాజా వ్యాఖ్యలు ఆయనకు భారత్‌పై ఉన్న సానుకూల ధోరణిని వ్యక్తపరుస్తున్నాయి. దశాబ్దాల తరబడి మిత్రదేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య సంబంధాలు ఇటీవల బాగా దెబ్బతిన్నాయి. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ( నిరుడు తమ పార్లమెంటులో మాట్లాడుతూ.. ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనక భారత్ ఏజెంట్ల హస్తం ఉండొచ్చని చేసిన వ్యాఖ్యలు ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు రాజేశాయి. భారత్ వెంటనే వాటిని తిప్పికొట్టింది. అనంతరం ఇరుదేశాలు పరస్పరం దౌత్యవేత్తలను తిప్పి పంపివేశాయి. ఆ క్రమంలోనే వరసగా జరిగిన కొన్ని పరిణామాలతో ఉభయదేశాల దౌత్య, వాణిజ్య సంబంధాలు క్షీణించాయి. ఈనేపథ్యంలో కెనడాకు నూతన ప్రధానిగా అధికార లిబరల్ పార్టీ నేత మార్క్ కార్నీ ఎన్నికవ్వడం.. ఆయన భారత్‌కు అనుకూలంగా ఉండడంతో భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై చర్చకు పట్టు

(మొదటి తరువాయి)


ప్రతిపక్షాలు కూడా డిమాండ్ చేస్తున్నాయన్నారు. సోమవారం లోక్‌సభలో జీరో అవర్ సమయంలో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. ' ఓటరు జాబితాలను ప్రభుత్వం తయారు చేయడం లేదన్న మీ వ్యాఖ్యలను మేం అంగీకరిస్తాం. కానీ దీనిపై చర్చ జరగాలని మేం డిమాండ్ చేస్తున్నాం. ' అని రాహుల్ అన్నారు. మహారాష్ట్రతో సహా ప్రతిరాష్ట్రంలో ఓటరు జాబితాలపై విపక్షాల నుంచి ఆందోళనలు వస్తున్నాయన్నారు. అంతకు ముందు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగతారాయ్ ఓటర్ల జాబితాల్లో కొన్ని అవకతవలకు ఉంటున్నాయని, ఒకే ఎలెక్టోరల్ ఫోటో ఐడెంటిటీ కార్డు సంఖ్యలతో ముర్షిదాబాద్, బర్ధాన్ పార్లమెంట్ నియోజకవర్గాల్లోనూ , హర్యానాలోనూ ఓటరు కార్డులు ఉండటాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బయటపెట్టారని పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధి వర్గం దీనిపై కొత్త చీఫ్ ఎలెక్షన్ కమిషనర్‌ను కలుసుకుని ఓటరు జాబితాల్లోని తప్పులను చూపించినట్టు చెప్పారు. ఓటర్ల జాబితాలు ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించవలసి ఉందన్నారు. ముఖ్యంగా పశ్చిమబెంగాల్, అస్సాం అసెంబ్లీల ఎన్నికలు వచ్చే సంవత్సరం జరగనున్నం దున ఆయా రాష్ట్రాల ఓటర్ల జాబితాలను సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల్లో ఎన్నో అవకతవలు వెల్లువలా చోటు చేసుకున్నాయని, ఇప్పుడు అవే తప్పులు పశ్చిమబెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జరగడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ విధంగా పొరపాట్లు ఎందుకు జరుగుతున్నాయో ఎలెక్షన్ కమిషన్ సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ మరో ఎంపీ కల్యాణ్ బెనర్జీ ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా చర్చ తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా నిజాయితీగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ విఫలమైందని ఆరోపించారు.

## తెలుగు పంచాంగం 11/3/2025,మంగళవారం



సూర్యోదయం మరియు సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 6:30 గంటలకు
సూర్యాస్తమయం: సాయంత్రం 6:21 గంటలకు
చంద్రోదయం మరియు చంద్రాస్తమయం
చంద్రోదయం: ఉదయం 8:15 గంటలకు
చంద్రాస్తమయం: రాత్రి 8:39 గంటలకు
తిథి
త్రయోదశి: మార్చి 11 ఉదయం 8:14 గంటల నుండి మార్చి 12 ఉదయం 9:11 గంటల వరకు
నక్షత్రం (జన్మ నక్షత్రం)
ఆశ్లేష: మార్చి 11 మధ్యాహ్నం 12:51 గంటల నుండి మార్చి 12 రాత్రి 2:15 గంటల వరకు
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 3:17 గంటల నుండి సాయంత్రం 4:47 గంటల వరకు
యమగండం: ఉదయం 9:18 గంటల నుండి 10:48 గంటల వరకు
దుర్ముహూర్తం: ఉదయం 8:42 గంటల నుండి 9:30 గంటల వరకు, రాత్రి 11:05 గంటల నుండి 11:53 గంటల వరకు
వర్జ్యం: మధ్యాహ్నం 2:24 గంటల నుండి 4:05 గంటల వరకు
శుభ సమయాలు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:02 గంటల నుండి 12:49 గంటల వరకు
అమృతకాలం: రాత్రి 12:33 గంటల నుండి 2:15 గంటల వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:53 గంటల నుండి 5:41 గంటల వరకు

# ఆమనగల్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు






**ఆమనగల్, మార్చి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** – ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆమనగల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు స్థానిక రైతు వేదికలో జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన మండల అభివృద్ధి అధికారి శ్రీమతి కుసుమ మాధురి జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాలంటే ఆర్థిక స్వావలంబన తప్పనిసరిగా ఉందన్నారు. ఉన్నత విద్యనభ్యసించి, కుటుంబ బాధ్యతలు, ఉద్యోగాలను సమన్వయంతో నిర్వహిస్తూ జీవితంలో ముందుకు సాగాలని సూచించారు.సీడీపీఓ శాంతి రేఖ మాట్లాడుతూ చిన్న వయసులో వివాహం చట్టరీత్యా నేరమని, చదువుకు ప్రాధాన్యతనిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. తనే దీనికి ఉదాహరణగా నిలుస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రజ్వల సంస్థ స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ బలరామ కృష్ణ మాట్లాడుతూ ఈ సంస్థ ఇప్పటివరకు 29,000 మంది మహిళలను అక్రమ రవాణా నుండి రక్షించి, పునరావాసం కల్పించిందని తెలిపారు. డాక్టర్ సునీత కృష్ణన్ నేతృత్వంలో సంబంధిత శాఖలతో కలిసి బాధితులను ఆదుకున్నట్లు వివరించారు.కార్యక్రమంలో ప్రాజెక్ట్‌లో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన అంగన్వాడీ టీచర్లు నాగమణి, సుజాత, సహాయకులు మంగమ్మ, సరస్వతిలను ఘనంగా సన్మానించారు. అనంతరం కేజీబీవీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, మహిళల సాధికారతకు మద్దతుగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పద్మాలత, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ప్రజ్వల సిబ్బంది సురేష్ కుమార్, ఉమ, అంబర్ సింగ్, మితాళి రాజ్, రోజ, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలు మహిళా సాధికారతకు మద్దతు తెలుపుతూ సామాజిక స్ఫూర్తిని నింపాయి.

# మార్షల్ ఆర్ట్స్ ద్వారా స్వరక్షణ, యుద్ధ నైపుణ్యం సాధ్యం

-మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
-కొత్తూరులో నిర్వహించిన ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే చాంపియన్ షిప్ విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన అంజయ్య యాదవ్



**కొత్తూరు, మార్చి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మార్షల్ ఆర్ట్స్ ద్వారా స్వరక్షన, యుద్ధ నైపుణ్యం పెంపొందుతుందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం కొత్తూరు మండల కేంద్రంలో నిర్వహించిన ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన అనంతరం మాట్లాడారు. ప్రాచీన కాలం నాటి నుంచి మార్షల్ ఆర్ట్స్ తో మానవునికి సంబంధాలు ఉన్నాయని, ఒక్కో దేశంలో ఒక్కో పేరుతో మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందుతుంటారని చెప్పారు. నేటితనం చిన్నారులు, యువత కచ్చితంగా మార్షల్ ఆర్ట్స్ లో ప్రావీణ్యం ఉండాలని, చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ లో కూడా శిక్షణను పొందాలని సూచించారు. మార్షల్ ఆర్ట్స్ పై వివిధ ప్రాంతాలలో, గ్రామాలలో శిక్షణ ఇవ్వడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా బాలబాలికలు ఈ విద్యలో శిక్షణ పొందుతే స్వీయ రక్షణ తో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించుకోవచ్చని తెలిపారు. కొత్తూరు మండల కేంద్రంలో మార్షల్ ఆర్ట్స్ పోటీలో నిర్వహించడం సంతోషకరమని, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, ఎమ్మె సత్యనారాయణ, నతరాజ్, కౌన్సిలర్లు రాజేందర్ గౌడ్, యాదయ్య, బాలరాజు, శ్రీశైలం, రవి నాయక్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు



**కడ్తాల్,మార్చి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు, మహిళా చైతన్యమూర్తి సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్, ప్రజా బస్టాప్ మరియు ప్రజా చౌక్ వద్ద సావిత్రిబాయి, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.రాఘవేందర్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సమాజ అభివృద్ధి కోసం ఉపాధ్యాయుల పాత్ర కీలకమని చెప్పారు. విద్యార్థులకు పండ్లను పంపిణీ చేయడం ద్వారా సేవా కార్యక్రమానికి శ్రద్ధ చూపించారు.ఈ వేడుకలో ఎరుకల భూమయ్య, కావలి కుమార్, క్యామ మహేష్ సహా యువకులు, నాయకులు, విద్యార్థులు మరియు అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సావిత్రిబాయి ఆశయాలను స్మరించుకుంటూ, మహిళల సాధికారతకు కొనసాగుతున్న ప్రేరణను దృఢంగా తెలుపుతూ నిర్వహించబడింది.

## సడక్ తాండకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంచినీటి బోరు మోటర్ అందజేత




**తలకొండపల్లి, మార్చి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక అవసరాలను తీర్చడంలో ముందుండి, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తోంది. ఈ క్రమంలో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో సడక్ తాండ గిరిజనులకు మంచినీటి బోరు మోటర్ అందజేశారు.లయన్స్ క్లబ్ సభ్యుడు దోమ మోహన్ రెడ్డి సహకారంతో రూ. 30 వేల విలువైన బోరు మోటర్‌ను క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో నీటి ఎద్దడి సమస్యను ఎదుర్కొంటున్న సడక్ తాండ గిరిజనులకు ఈ బోరు మోటర్ ద్వారా ఉపశమనం కలిగింది.ఈ సందర్భంగా పసుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, క్లబ్ సభ్యుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. దోమ మోహన్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ కందే ఓంకారం, లయన్ మధుసూదన్ రెడ్డి, లయన్స్ క్లబ్ పి ఆర్ ఓ ఎంఏ పాషా, తండావాసులు దేవుళ నాయక్, దేశ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమం గ్రామస్థుల మధ్య ప్రశంసలు పొందింది.

# నల్లగొండలో భారీగా రేషన్ బియ్యం పట్టివేత





**నల్లగొండ, మార్చి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** నల్లగొండ జిల్లా చందంపేట మండలం నేరేడుగొమ్ములో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ చేసి, విక్రయాలు నిర్వహిస్తున్నారని సమాచారం అందిన తర్వాత సోమవారం సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ హనుమంత్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు.అక్రమంగా రేషన్ బియ్యం వ్యాపారం చేస్తున్న ఆకుతోట దశరథపై ఈ దాడి జరిగింది. వారి ఇంటి పక్కన మరియు ఎదురుగా ఉన్న ఇళ్లలో 20 క్వింటాల పైగా రేషన్ బియ్యం ప్లాస్టిక్ సంచుల్లో నిల్వచేసి ఉన్నట్లు గుర్తించారు. రేషన్ బియ్యాన్ని సీజ్ చేయడంతో పాటు, దశరథపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు సంబంధించి గతంలో కూడా కేసులు నమోదు చేసినట్లు, రాత్రి సమయంలో తరలింపులను అనేకసార్లు అడ్డుకున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో, రేషన్ బియ్యం అక్రమ విక్రయాలపై సమాచారం అందించిన వారి పేరును గోప్యంగా ఉంచుతామని, 9848 849126 నంబరుకు కాల్ చేయవచ్చని అధికారులు తెలిపారు.ఈ దాడిలో ఎస్సై సతీష్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొని సజాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ఈ పరిణామం గ్రామ ప్రజల మధ్య చర్చనీయాంశమైంది.

# ఆడవారికి ఆదర్శం దేశానికి గర్వకారణం

-గంగవరం రామకృష్ణారెడ్డి





**వనపర్తి,మార్చి 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్,** ఆడవారికి ఆదర్శంగా, దేశానికి గర్వకారణంగా, మహిళాలోకం గర్వించదగ్గ వ్యక్తి సావిత్రి భాయ్అని వనపర్తి కాంటెస్ట్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు.సోమవారం సావిత్రిబాయి వర్ధంతి సందర్భంగాఆమె చిత్రపటానికి ఆయనఘన నివాళులు అర్పించారు. ఆడవారికి సమాజంలో ఉన్న అంధకారాన్నితొలగిస్తూ వారి జీవితాలకు వెలుగుజ్యోతిగా సమాజంలో ఉన్న రుగ్మతలను రూపుమాపడానికి సావిత్రిబాయి పూలే ఎన్నో కష్టాలనుఎదుర్కొని మహిళలల విద్య కోసమై కష్టపడి,సమాజంలోని ఆడవారికి ఆదర్శగా నిలిచిన మొట్టమొదటి భారతీయ మహిళగా ఉపాధ్యాయురాలు, భారతదేశము గర్వించదగ్గ మహనీయురాలని గంగవరం రామకృష్ణారెడ్డి కొనియాడారు.

# వరకట్నం, బాల్యవివాహాలు లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి మార్చి 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):** వరకట్నం, బాల్యవివాహాలు లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ సురభి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోనికి సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వనపర్తి జిల్లాలోని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషులు ఇద్దరు సమానమేనని, లింగ సమానత్వం ప్రతి ఒక్కరి ఇంటి నుంచే ప్రారంభం కావాలని విజ్ఞప్తి చేశారు. వరకట్నం, బాల్యవివాహాలు లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.గర్భిణీలకు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించడం నేరమని, అటువంటి చర్యలకు సపోర్ట్ చేసేవారు కూడా నేరం చేసినట్లేనని అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు.ప్రస్తుతం ప్రభుత్వాలు మహిళల కోసం ఎన్నో పథకాలు అందుబాటులోకి తెస్తున్నాయని వాటిని మహిళలు అందిపుచ్చుకొని ముందుకు రాణించాలని చెప్పారు. మహిళా శక్తి ద్వారా మన రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను మహిళలకు చేరువ చేసిందని, వాటి ద్వారా మహిళలు సమాజంలో ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. బాలికల కోసం సుకన్య సమృద్ధి యోజన అనే ఒక గొప్ప పథకం అందుబాటులో ఉందని దాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.మహిళలు తమ ఆర్థిక లావాదేవీలపై తాము నియంత్రణ కలిగి ఉన్నప్పుడే ముందుకు రాణించగలరని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలంగా ఉంటే వారిని ఎవరు ఏమీ చేయలేరని చెప్పారు. అదేవిధంగా మహిళలు తమ ఆరోగ్యంపై స్వయంగా జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ సూచించారు. జాగ్రత్తలు వహించడం ద్వారా రొమ్ము క్యాన్సర్ అనే మహమ్మారిని దరిచేరనీయకుండా చేయవచ్చని చెప్పారు.ప్రస్తుతం జిల్లాలో ఎంతో మంది బాలికలు, మహిళలు చదువు, క్రీడలు, వైద్యం సహా అనేక రంగాల్లో రాణిస్తున్నారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో మహిళలని గౌరవించడం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం మహిళల్ని కోటీశ్వరుని చేసేందుకు ఎన్నో కార్యక్రమాల్ని అందుబాటులోకి తెచ్చిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య మాట్లాడుతూ గతంతో పోలిస్తే మహిళలు ఇప్పుడు అన్ని రంగాల్లో చాలా మెరుగ్గా రాణిస్తున్నారని చెప్పారు. మన దేశానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి సహా ఎంతో మంది మహిళలు వివిధ రంగాల్లో రాణిస్తున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు అభివృద్ధి సాధించాలని చెప్పారు. అదేవిధంగా పిల్లలపై తల్లిదండ్రులు దృష్టి సారించి, వారు తప్పుడు మార్గంలోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు.డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలంటే మహిళల పాత్ర ఎంతో కీలకమని, అబ్బాయిలతో సమానంగా వారికి కూడా సమానమైన విద్యా అవకాశాలు కల్పించి ప్రోత్సహించాలన్నారు. మహిళల కోసం రాజ్యాంగంలో ఎన్నో చట్టాలు ఉన్నాయని వాటి పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని మోమెంటును అందజేశారు.**

జిల్లాలోని మహిళల అనేక కార్యక్రమాలు చేపడుతున్న జిల్లా కలెక్టర్కు జిల్లా సంక్షేమ శాఖ తరఫున మొమెంటును అందజేశారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సిగ్నేచర్ క్యాంపెయిన్ పై జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. అదేవిధంగా, గర్భిణీల లింగ నిర్ధారణ పరీక్షలకుకు వ్యతిరేకంగా ఆర్డీఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్, వివిధ శాఖలకు చెందిన మహిళ అధికారులు, ఉద్యోగులు, తదితరులు

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.
మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

## ఘనంగా శ్రీరామేశ్వర వీరాంజనేయ క్షేత్రంలో ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలు



**కడ్తాల్, మార్చి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మండల పరిధిలోని అన్మాస్ పల్లి గ్రామ సమీపంలో ప్రకృతి రమణీయ కొండల మధ్య వెలసిన శ్రీ రామేశ్వర వీరాంజనేయ క్షేత్రంలో కౌన్సిలర్ గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపకులు కోర్పోలు లీలా లక్ష్మారెడ్డి దంపతుల అధ్వర్యంలో ప్రథమ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఉదయం లీలా లక్ష్మారెడ్డి దంపతులు, ఆలయ అర్చకులు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు, పారాయణం, శ్రీరమచంద్రమూర్తికి మహార్చన, లలితా పారాయణం, కుంకుమార్చన అమ్మవారికి అర్చనలు పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సెక్రటరీ సిడబ్ల్యుసి సభ్యులు చల్లా వంశీ చంద్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, డిసిసి అధికార ప్రతినిధి గుడురు శ్రీనివాస్ రెడ్డి, సినియర్ న్యాయవాది లక్ష్మణ శర్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చ నాయక్, బిక్య నాయక్, విఠలయ్య గౌడ్, శంకర్, నరేందర్ నాయక్, జగన్ గౌడ్, అనిల్ యాదవ్, రాజు గౌడ్, రామకృష్ణ, హిర సింగ్, అశోక్, వినోద్ కుమార్, ఆలయ అర్చకులు గ్రామ భజన బృందం గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న చల్లా వంశీచంద్ రెడ్డి



**కడ్తాల్, మార్చి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కడ్తాల మండల పరిధిలోని అన్మాన్‌పల్లి గ్రామంలో రామాలయం మరియు శివాలయం వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి పాల్గొన్నారు.అదేవిధంగా ముద్విన్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నక్క పోతుల మధు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలిపారు. అదే గ్రామానికి చెందిన ఎన్ఎస్‌యూఐ గ్రామ అధ్యక్షుడు గంట ప్రవీణ్ నూతన వధూవరులకు ఆశీర్వచనాలు అందజేశారు. సలార్పూర్ తండాలో కేతావత్ రమేష్ దంపతులకు ఆశీస్సులు అందించారు.ఈ కార్యక్రమాలలో బిచ్చునాయక్, బీ క్యా నాయక్, రామకృష్ణ, శంకర్, నంద్యా నాయక్, గణేష్, విట్టలయ్య గౌడ్, ఆమనగల్ మార్కెట్ కమిటీ మరియు హిరాసింగ్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, బోస్ రవి, క్యామా రాజేష్, వీరయ్య, అర్జున్, శివరాజు, భాను, షబుద్దిన్, శ్రీకాంత్, కృష్ణ ఆర్య, జనార్ధన్ రెడ్డి, మహేందర్, శ్రీనివాస్, రమేష్ గౌడ్, పవన్, భరత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగి ప్రజల విశేష సానుభూతిని రాబట్టాయి. నాయకుల సమక్షంలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని దేవతల ఆశీస్సులు పొందారు. ఈ వేడుకలు స్థానికంగా చర్చనీయాంశంగా నిలిచాయి.

## నెల్లికంటి సత్యం యాదవ్ ఎంపికపై ముచ్చర్ల ఏడుకొండలు హర్షం



**నల్లగొండ, మార్చి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** “సీపీఐ పార్టీ నుంచి నెల్లికంటి సత్యం యాదవ్ ని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడం యాదవ సామాజిక వర్గానికి గౌరవాన్ని తీసుకువచ్చింది అని బడుగు బలహీన వర్గాల ప్రగతికి, సామాజిక న్యాయానికి ఇది మద్దతుగా నిలుస్తుంది అని సమాజ అభివృద్ధి కోసం సత్యం యాదవ్ గారు తన పాత్రను సమర్థవంతంగా నిర్వహిస్తారని నమ్మకం ఉంది అని అఖిల భారత యాదవ మహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు పేర్కొన్నారు

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లు పంపిణీ



**ఇబ్రహీపట్నం,మార్చి10(నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :** ఇబ్రహీపట్నం మండలం రాయపోల్ లో క్లింకార ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ గుడివాక లక్ష్మి రాయపోల్ గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకి స్పోర్ట్స్ డ్రెస్సులను ఇబ్రహీంపట్నం ఏసిపి కేపివి రాజు ,ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో,మండల విద్యాధికారి హిర్య నాయక్ , ex ఆర్మీ అభిమన్యు యూత్ ప్రెసిడెంట్ ఎడమ విష్ణు వర్ధన్ రెడ్డి , మాజీ సర్పంచ్ బల్వంత్ రెడ్డి , మాజీ ఎంపిటిసిలు అచ్చన శ్రీశైలం , జ్యోతి భాస్కర్ రెడ్డి , అభిమన్యు యూత్ వైస్ ప్రెసిడెంట్ చేగురి లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర దేవాలయం హుండీ ఆదాయ లెక్కింపు

**అచ్చంపేట, మార్చి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** అచ్చంపేట మండల పరిధిలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో సోమవారం హుండీ ఆదాయ లెక్కింపు నిర్వహించారు. ఆలయ చైర్మన్ బీర మాధవరెడ్డి, ఈఓ శ్రీనివాసరావు సమక్షంలో జరిగిన ఈ లెక్కింపులో గత నాలుగు నెలల 20 రోజుల కాలానికి సంబంధించిన హుండీ ఆదాయాన్ని గణించారు.రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామేశ్వరమ్మ వెల్లడించిన వివరాల ప్రకారం, మొత్తం రూ.11,36,599 నగదు మరియు కొంత మిశ్రమ బంగారం లభించినట్లు తెలిపారు.

## శ్రీ శివ కేశవుల ఆలయ రక్షణకు ప్రయత్నాలు



**మహేశ్వరం, మార్చి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మహేశ్వరం నియోజకవర్గం మొహబత్ నగర్ మరియు శివారులో గల శ్రీ శివ కేశవుల ఆలయం, సుమారు 500 సంవత్సరాల పురాతన చరిత్ర కలిగిన ఆలయం, భూ కబ్జాదారుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. గతంలో నకిలీ పత్రాలతో ఆలయ భూమిని కబ్జా చేసి, పూజారిని హత్యచేయడంతో ఈ వివాదం మరింత తీవ్రమైంది. ప్రస్తుతం ఆలయానికి దారులు నిరోధించబడటంతో ఆ గుడే లేదు అనే వాదనలకు భూ కబ్జాదారులు దిగారు.ఈ ఘటనపై స్పందించిన బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అక్కడ కార్యక్రమం నిర్వహించి, ఆలయానికి పరిమితమైన భూమి కేటాయించటం మరియు రక్షణ కల్పించేవరకూ ఎలాంటి కార్యకలాపాలు కొనసాగనీయకుండా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, ఆర్ఎస్ఎస్ మరియు ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానికులు మరియు సంఘాలు ఆలయ రక్షణకు మద్దతుగా ముందుకు రావాలని, ఆలయాలను రక్షించకపోతే రానున్న తరాలకు ఈ పురాతన గుడులు కనుమరుగవుతాయని సూచించారు. “ఓం నమశ్శివాయ” అనే నినాదాలతో ఆధ్యాత్మికత నిండిన ఈ కార్యక్రమం, ఆలయ పరిరక్షణకు సమాజానికి ప్రేరణగా నిలిచింది.

## బ్యాట్ మెంటెన్ విజేతలను అభినందించిన మాజీ మంత్రి



**వనపర్తి,మార్చి 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):** సిల్వర్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన డిస్టిక్ బ్యాట్ మెన్టెన్ పోటీలలో డబుల్స్ సింగిల్స్ విభాగంలో విజేతలుగా నిలిచిన సయ్యద్ జీషాన్ ను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అభినందించారు, ఈ సందర్భంగా నందిమల్ల. అశోక్, బండారుకృష్ణ, పెద్దింటి .వెంకటేష్, జోహెబ్బు హుస్సేన్,ధర్మా నాయక్, మురళీసాగర్ , నీలస్వామి, శ్రీను,చిట్యాల.రాము,సల్మాన్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జల్లేపల్లి వెంకటేశ్వర్లు (జేవిఆర్) ...



**హైదరాబాద్, మార్చ్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర ఆదేశాల మేరకు సోమవారం హైదరాబాదులోని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ముఖ్య సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జల్లేపల్లి వెంకటేశ్వర్లు (జేవిఆర్) కు బాధ్యతలు అప్పగించాలని కమిటీ తీర్మానం చేయడం జరిగినది. జెవిఆర్ గత కొంతకాలం నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వారి సేవలు అందిస్తున్నారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లాకు చెందిన ధూళిపాల శ్రీనివాసరావు ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించాలని జెవిఆర్ కోరడం జరిగింది. ధూళిపాల శ్రీనివాసరావు గత కొన్ని సంవత్సరాల నుండి కులం కోసం జిల్లా వ్యాప్తంగా మున్నూరు కాపులకు సేవలు అందించడం జరుగుతున్నది మరియు హుజూర్నగర్ పట్టణ అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. వారి సేవలను గుర్తించి జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో కూడా మున్నూరు కాపు సంఘంలో వారు సేవలందించడం కోసం వారికి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించాలని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగినది. నేటి నుండి జే వి ఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు ఇవ్వడం జరిగినది. వారికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రము ఇవ్వడం జరిగినది. ధూళిపాల శ్రీనివాసరావు కు రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామక పత్రము రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు బాజినేని రాజేందర్ మున్నూరు కాపు హైదరాబాద్ అధ్యక్షులు ఆర్ వి మహేందర్ కుమార్ చేతుల మీదుగా ఇద్దరికీ నియామక పత్రాలు అందజేయడం జరిగినది. త్వరలో హైదరాబాదులో పరేడ్ గ్రౌండ్లో జరగబోయే మున్నూరు కాపు ఆత్మగౌరవ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతున్నందున, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జేవియర్ పూర్తి బాధ్యతలు తీసుకొని అన్ని జిల్లాలలో వారి సేవలు అందించాలని కోరడం జరిగినది ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులకు జరుగుతున్న అన్యాయము మరియు కుల గణనలో మన సంఖ్య తగ్గించి చూపించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ఇస్తానని ప్రకటించి సొసైటీ చేసి ఇప్పటివరకు కార్పొరేషన్ ఫండ్స్ కనీసం ఒక 3 వేల కోట్ల రూపాయలు ఇవ్వాల్సింది పోయి ప్రతి జిల్లా కేంద్రంలో రెండు ఎకరాల భూమి బాల బాలికల హాస్టల్ కోసం ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఏమి ఇవ్వలేదు క్యాబినెట్లో కూడా మున్నూరు కాపులకు ప్రాధాన్యత ఇవ్వలేదు ఈరోజు ఎమ్మెల్యే కోటాలో 4 ఎమ్మెల్సీలు ఉన్న మున్నూరు కాపులకు ఒక ఎమ్మెల్సీ ఇవ్వలేదు ఈరోజు ఎన్నో కార్పొరేషన్ పదవులలో ఒక కార్పొరేషన్ పదవి కూడా ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు సుమారు 40లక్షల పైగా ఉన్నాము రాష్ట్ర జనాభా నాలుగు కోట్ల 20 లక్షల లో 12 శాతం ఈరోజు మున్నూరు కాపుల ఉన్నారు కానీ ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం 13 లక్షల అరవై వేలు చూపించడం జరిగింది. రాష్ట్ర జనాభాలో మూడున్నర శాతం చూపించి మున్నూరు కాపులను తెలంగాణ రాష్ట్రంలో ఉనికి లేకుండా చేయాలని ఈరోజు రాష్ట్ర ప్రభుత్వము చేస్తున్న అన్యాయము గురించి బల నిరూపణ కొరకు కాపు ఆత్మగౌరవ బహిరంగ సభ ద్వారా మున్నూరు కాపులు బలము బలగం ఎంతమంది ఉన్నాము తెలంగాణ రాష్ట్రంలో నిరూపిస్తామని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దేవయ్య అన్నారు. ఈరోజు నూతనంగా బాధ్యత తీసుకున్న జై వి ఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తనకు అవకాశం ఇచ్చినందుకు తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర కమిటీ కృతజ్ఞతలు తెలియజేస్తూ తప్పకుండా మున్నూరు కాపు ఆత్మగౌరవ సభకు పెద్ద ఎత్తున మున్నూరు కాపు బలము చూపిస్తామని మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి రాష్ట్ర కమిటీ సభ్యులకు అందరికీ ధూళిపాల శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేసినారు.

## సి ఐ నందీశ్వర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా
# కలిసిన వడ్డెర సంఘం నాయకులు



**యాచారం, మార్చి 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):-**
యాచారం పోలిస్ స్టేషన్ కి నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన నందీశ్వర్ రెడ్డి ని సోమవారం వడ్డెర సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ నందీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వడ్డెరుల యొక్క న్యాయమైన,చట్టపరమైన సమస్యలు పరిష్కరించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పూర్తి సహకారం అందిస్తానని అన్నారు. చట్టాల పరిరక్షణకు అందరి సహకారం అందించాలని వారిని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర యువజన సంఘం,చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీశైలం,ప్రధాన కార్యదర్శి వరికుప్పల వెంకటేష్,జిల్లా కోశాధికారి వరికుప్పల కుమార్,మండల అధ్యక్షులు గండికోట వెంకటేష్,మండల కమిటీ సభ్యులు గండికోట శ్రీను పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వినతి



**యాచారం,మార్చి 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :**
రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలంలో నిర్వహించి ప్రజావాణిలో డిపిఆర్ఓ సంగీత కుఫ్యూచర్ సిటీ అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ... మొండి గౌరెల్లి నీ కూడా తీసుకొని అభివృద్ధి చేయాలని కోరుతూ యాచారం మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు . ఫ్యూచర్ సిటీ అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ పేరుతో అభివృద్ధి చేసే గ్రామాలలో యాచారం మండలం లో కొన్ని గ్రామాలను తీసుకొని అభివృద్ధి చేస్తున్నారని ఈ క్రమంలో తమ గ్రామం మొండి గౌరెల్లి, మంథన్ గౌరెల్లి గ్రామాలను తీసుకోక పోవడం తో యాచారం మండల కేంద్రానికి దగ్గరగా ఉన్న మొండి గౌరెల్లి గ్రామాన్ని కూడా తీసుకొని అభివృద్ధి చేయాలని రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి లో కలెక్టర్ అదనపు కలెక్టర్ లేనిచో వారి అనుమతి తో డీఆర్ఓ సంగీత కీ మొండి గౌరెల్లి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు కోలన్ బుచ్చిరెడీ , మేకల యాదగిరి రెడ్డి , మర్రిపల్లి అంజయ్య యాదవ్ , వల్లమల బుచ్చి రెడ్డి , తాండ్ర రవీందర్ , నక్క శ్రీనివాస్ యాదవ్ , మాధం జంగయ్య , కుంచరాపు సందీప్ రెడ్డి , కుంచరాపు ప్రవీణ్ రెడ్డి , గుడాల వెంకటేష్ తదితరులున్నారు.

# పెద్దాపూర్‌లో పాడి రైతుల ధర్నా
## -పెండింగ్ పాల బిల్లుల చెల్లింపుకు డిమాండ్




**వెల్దండ, మార్చి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దాపూర్ గ్రామంలో పాడి రైతులు పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులు చెల్లింపునకు నిరసనగా శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. పాడి రైతులు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో 15 రోజులకు ఒకసారి పాల బిల్లులు చెల్లింపయితే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మూడు నెలలకు ఒకసారి కూడా బిల్లులు అందకపోవడం రైతుల ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజులు కూడా చెల్లించలేని స్థితిలో రైతులు ఉన్నారనే అనుమానాలను వ్యక్తం చేస్తూ, ఈ సమస్యకు తక్షణం పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. పాల బిల్లుల చెల్లింపులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శిస్తూ, రైతులు నష్టపోతున్నారని చెప్పారు. ఇలాంటి ప్రభుత్వాలు తాము నిలదొక్కుకోవడంలో విఫలమవుతాయని రైతులు పేర్కొన్నారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే పాడి రైతుల సమస్యలపై దృష్టి సారించి, సకాలంలో బిల్లులు చెల్లించే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, శేఖర్, పర్వతాలు, అంజయ్య, ఆంజనేయులు, శ్రీనివాస్, యాదయ్య తదితరులు పాల్గొని, తమ మద్దతును ప్రకటించారు. ఈ ధర్నా పాడి రైతుల సమస్యలను సమాజానికి తెలియజేసే ప్రయత్నంగా నిలిచింది.

# పలువురిని పరామర్శించిన సింగిరెడ్డి



**వనపర్తి,మార్చి 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
9వ వార్డ్ సాగర్ కాలనీ చెందిన సుగూర్ శ్రీనివాసులు సాగర్ బి.ఆర్.ఎస్ నాయకులు మురళీ సాగర్ బాబాయ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. అదేవిధంగా 19వ వార్డుకు చెందిన కలకొండా శ్రీశైలం ఇటీవల ప్రమాదానికి గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం బి.ఆర్.ఎస్ నాయకులు మురళీ సాగర్ తెలుపగా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు,సూచించారు. నిరంజన్ రెడ్డి వెంట నందిమల్లఅశోక్, చిలుకసత్యం,పోతులపల్లి.వెంకటేష్ బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ముగిసిన శ్రీనివాస్ అంత్యక్రియలు



**ఇబ్రహీపట్నం,మార్చి 10( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
తుర్కయంజాల్ విశాలాంధ్ర దినపత్రిక సీనియర్ రిపోర్టర్ సూరేపల్లి శ్రీనివాస్ ఆదివారం ఆకస్మిక మరణం చెందారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, టి యు డబ్ల్యూ జే రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి సీనియర్ నాయకులు కొశికె ఐలయ్య బౌతికాయంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుంట గోపాల్‌రెడ్డి, పుల్లగుర్రం విజయానంద్‌రెడ్డి, మేతరి దర్శన్, కాకుమాను సునీల్, కాకుమాను చెన్నయ్య, బీఆర్ఎస్ నేతలు చెవుల దశరథ, బొడ్డు శ్రీనివాస్, చందు, బీజేపీ నేతలు బోసుపల్లి ప్రతాప్, బచ్చిగళ్ల రమేష్, ఎలిమినేటి నర్సింహారెడ్డి, సీపీఎం నాయకుడు డి.కిషన్, వద్దిగళ్ల బాబు, పట్నం రమేష్, జంతుక సైదులు, కుంచం వెంకటకృష్ణ, శ్రీకాంత్‌నాయక్ తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ సేవలను పలువురు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ మిర్రర్ అధినేత గంగాధర్, సీనియర్ రిపోర్టర్లు జంగయ్య, కిషోర్, ప్రభాకర్, సురేందర్, యాదగిరి, మణి, సత్యం, రాజేష్, జగన్, రమేష్, కార్తీక్, నాగార్జున, ఆనంద్, వెంకటేశ్, మల్లేశ్, మహేష్, ,రాజు, సురమోని బాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో రోడ్డు ప్రమాదం
## -ముగ్గురికి గాయాలు



**ఇబ్రహీంపట్నం, మార్చి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇబ్రహీంపట్నం సాగర్ రోడ్డులో గల గురు నానక్ కాలేజ్ సమీపంలో ఆల్టో కార్ మరియు టాటా ఏస్ గూడ్స్ వాహనం మధ్య ఘోర ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆల్టో కార్‌లో ప్రయాణిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడగా, గూడ్స్ వాహనంలో ఉన్న ఇద్దరికి కూడా గాయాలు తలెత్తాయి. ప్రమాదంలో గాయపడిన వారిని అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు. కానిస్టేబుల్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఇబ్రహీంపట్నం పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియజేయడానికి దర్యాప్తు కొనసాగుతోంది. స్థానికులు ప్రమాద స్థలానికి చేరుకుని సహాయ చర్యల్లో పాల్గొన్నారు.

## పీజీ మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన
# పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు



హైదరాబాద్,మార్చి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మెడికల్ విద్యకు సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన తెలంగాణ మెడికల్ కాలేజెస్ (అడ్మిషన్ ఇన్‌టు పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులు) రూల్స్ 2017లోని కొన్ని నిబంధనలను సవాల్‌చేస్తూ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి ఈశ్వరయ్య దాఖలుచేసిన పిల్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ పిల్‌ను విచారించిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతోకూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానిస్తూ.. 'పిటిషనర్ ఉద్దేశం మంచిదే అనడంలో ఎలాంటి సందేహం లేదని పేర్కొంది. అయితే కోర్టు నిర్ణయాలతో తీవ్రంగా ప్రభావితమయ్యే ఇతర అభ్యర్థుల వాదనలు వినకుండా ఇలాంటి విషయాలపై నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేసింది. ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ అధ్యక్షుడి హెూదాలో జస్టిస్ ఈశ్వరయ్య ఈ పిల్ వేసినట్లు సమాచారం. పీజీ మెడికల్ అడ్మిషన్లలో మెరిట్ ఆధారంగా సీట్లు పొందిన రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులను ఓపెన్ కేటగిరీలో సీట్లు పొందడానికి అనుమతించకుండా రిజర్వ్‌డ్ కేటగిరీలో ఎంచుకోవాలని నిబంధన విధించారు. దీంతో రిజర్వ్‌డ్ కేటగిరీలో సీట్లు తగ్గిపోతున్నాయని, ఈ నిబంధనను మార్చాలని ఆయన సుప్రీంకోర్టును కోరారు. ఈ అంశాన్ని పరిశీలించిన ధర్మాసనం ఇందులో విభిన్న సంక్లిష్టమైన అంశాలు ఉన్నాయని, ఎవరైనా బాధితులు వ్యక్తిగతంగా కోరితే కోర్టు ఆ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో టీజీఎడ్‌సెట్ 2025 నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 1వ తేదీన రెండు సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో ఎడ్ సెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు కన్వీనర్ వెంకట్రాంరెడ్డి తెలిపారు. హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో సెట్ ఛైర్మన్, కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తులు మార్చి 12 నుంచి మే 13వ తేదీ వరకు స్వీకరిస్తారు. రూ 250 అపరాధ రుసుంతో మే 20 వరకు, రూ.500 అపరాధ రుసుంతో మే 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# శ్రీచైతన్య విద్యాసంస్థల పన్నుల ఎగవేత

### దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఐటి సోదాలు




హైదరాబాద్ మార్చి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్యాలయాలపై ఐటీ అధికారులు దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ పన్నులు చెల్లించకుండా ఎగవేస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, ముంబై సహా పలు ప్రాంతాల్లోని శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్పొరేట్ కార్యాలయాలపై ఒక్కసారిగా దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తూ రిసీట్ ఇవ్వకుండా పెద్దఎత్తున ట్యాక్స్ ఎగ్గొడుతున్నట్లు సోదాల్లో అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ముందుగా హైదరాబాద్ మాదాపూర్‌లోని ప్రధాన కార్యాలయంలో సోదాలు నిర్వహించిన అధికారులు అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు సమాచారం. నంతరం వరసగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో, అలాగే దేశవ్యాప్తంగా ఉన్న శ్రీచైతన్య కార్పొరేట్ కార్యాలయాలపై దాడులు చేశారు. ఈ సోదాల్లోనూ పెద్దమొత్తంలో అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు తెలుస్తోంది. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి నేరుగా నగదు తీసుకునేందుకు ఒక సాఫ్ట్వేర్.. అలాగే ప్రభుత్వానికి కట్టే ట్యాక్స్ కోసం మరో సాఫ్ట్వేర్ ఏర్పాటు చేసుకున్నట్లు ఐటీ అధికారులు నిర్ధారించారు. నగదు రూపంలో అధికంగా ఫీజులు వసూలు చేసి ప్రభుత్వానికి మాత్రం తక్కువగా చూపించారని ప్రాథమిక విచారణలో గుర్తించారని సమాచారం. అధికంగా ఫీజులు వసూలు చేస్తూ తప్పుడు లెక్కలు చూపించి పన్ను కట్టకుండా ఎగవేతకు పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే, ఐటీ అధికారులు ఈ వివరాలను అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

## అమెరికా అధ్యక్ష భవనం వద్ద కాల్పుల కలకలం..



హైదరాబాద్ మార్చి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ సమీపంలో కలకలం నెలకొంది. ఓ అనుమానితుడిపై అమెరికా సీక్రెట్ సర్వీసెస్ సంస్థ కాల్పులు జరిపింది. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. ఇండియానా నుంచి వాషింగ్టన్ వచ్చిన ఓ వ్యక్తి కదలికలను స్థానికులు గుర్తించారు. అతను వైట్ హౌస్ సమీపంలో ఉన్నట్లు సీక్రెట్ సర్వీసెస్ సంస్థకు సమాచారం అందించారు. దీంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. అధ్యక్ష భవనానికి కొంత దూరంలో పార్క్ చేసిన ఓ వాహనాన్ని గుర్తించారు. సమీపంలో ఓ వ్యక్తి నడిచి వెళ్తుండగా అతని వద్దకు చేరుకునేందుకు ప్రయత్నించారు. అధికారులు రావడాన్ని గమనించిన అతడు వెంటనే తన వద్ద ఉన్న తుపాకీతో కాల్పులు జరిపేందుకు ప్రయత్నించాడు.దీంతో సీక్రెట్ సర్వీసెస్ సంస్థ సిబ్బంది కూడా అనుమానితుడిపై కాల్పులు జరిపారు. ఆ సమయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంపు ఫ్లోరిడాలో ఉన్నారు. కాల్పులు జరపడంతో అనుమానితుడు గాయపడినట్లు అధికారులు తెలిపారు.

# పన్నులు తగ్గించాలని కోరకండి

### అలా చేస్తే సంక్షేమం ఆగిపోతుంది
### పారిశ్రమ వర్గాలకు నితిన్ గడ్కరీ సూచన



న్యూఢిల్లీ,మార్చి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పరిశ్రమ వర్గాలకు సూచించారు. పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి నిధులు అవసరం అన్నారు. కాబట్టి..జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దని కోరారు. ఒకవేళ పన్నులు తగ్గిస్తే.. మరింత తగ్గించాలని కోరతారని, ఇది మనుషుల మనస్తత్వమని ఆయన వ్యాఖ్యానించారు. తాము కూడా పన్నులు తగ్గించడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నామని..కానీ దాని వల్ల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి..పేదల అవసరాలకు వినియోగించడం ప్రభుత్వ దార్శనికత అని మంత్రి అన్నారు. దేశంలో లాజిస్టిక్స్ ఖర్చు రెండేళ్లలోపు 9 శాతానికి తగ్గుతుందని పరిశ్రమ వర్గాలకు మంత్రి హామీ ఇచ్చారు. చైనాలో లాజిస్టిక్స్ ఖర్చు 8 శాతం ఉండగా.. యూఎస్, ఐరోపా దేశాల్లో 12 శాతం ఉందని తెలిపారు. మూలధన పెట్టుబడులను పెంచడం ద్వారా భవిష్యత్తులో దేశంలో మరిన్ని ఉద్యోగాలను సృష్టించవచ్చన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## బీసీ కాలనీ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

### -సమస్యల పరిష్కారానికి డిమాండ్



నాగర్ కర్నూల్, మార్చి 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మున్సిపాలిటీ బీసీ కాలనీ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో 17వ వార్డులో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. కాలనీ సభ్యులు తమ సమస్యలను ప్రస్తావిస్తూ, వాటి పరిష్కారానికి డిమాండ్ చేశారు. కాలనీ వాసులు సిసి రోడ్డు నిర్మాణం, ప్రతి ఇంటికి ఖచ్చితమైన ఇంటి నెంబర్ కేటాయింపు, కరెంటు సౌకర్యం కల్పన, తుప్పు పట్టిన కంట్రోల్ స్తంభాల పునర్నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల పూర్తి చేయడం, రోడ్డు అడ్డుగా ఉన్న గోడ తొలగింపు వంటి సమస్యలను ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ టౌన్ జనరల్ సెక్రటరీ చెవ్వ ప్రమోద్ కుమార్, వెంకటేష్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అవసరమైతే రాష్ట్రస్థాయికి తీసుకెళ్లి పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమని తెలిపారు.గర్భిణీ స్త్రీలు, మహిళలు, వృద్ధులు సరైన రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యల పరిష్కారం అత్యవసరమని వారు పేర్కొన్నారు. 17వ వార్డు కమిటీ కాలనీ వాసులకు ఎల్లవేళలా భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## కల్వకుర్తిలో ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు




కల్వకుర్తి, మార్చి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
చదువుల తల్లి, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ అధ్యక్షుడు మేకల రాజేందర్ ఆధ్వర్యంలో జరిగింది.వర్ధంతి వేడుకల్లో ఆనంద్ కుమార్, విజయ్ గౌడ్, గంగాధర్ చారి, రాంభూపాల్ రెడ్డి, రాం పర్వతాలు, దారమోని గణేష్, మబ్బు సాయిలు, కృష్ణ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల శ్రీకాంత్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాబిదేవ్, భానుచందర్, మల్లేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూలే సేవలను స్మరించుకుంటూ, ఆమె ఆశయాలను కొనసాగించాలనే ప్రతిజ్ఞను పాల్గొన్నవారు చేశారు. ఈ కార్యక్రమం సమాజంలోని అన్ని వర్గాలకు సవిత్రిబాయి పూలే గారి విప్లవ చైతన్యాన్ని చాటిచెప్పేలా జరిగింది. కార్యక్రమం ముగింపుతో పాటు, సమాజ అభివృద్ధికి ఆమె మార్గదర్శకత్వాన్ని ప్రతిష్టిస్తూ, ఆమె సేవలను ఘనంగా స్మరించారు.

## చెదురుపల్లి గ్రామ సమస్యలపై అధికారులకు బిఆర్ఎస్ యువ నాయకుడు పోలే అశోక్ వినతి





వెల్దండ, మార్చి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
వెల్దండ మండల కేంద్రంలోని చెదురుపల్లి గ్రామంలో మురికి నీటి సమస్యలు తీవ్రంగా ఉండటంతో, గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు కాలువల నిర్మాణం అవసరమని బిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు పోలే అశోక్ పేర్కొన్నారు.గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి ప్రభుత్వ బాధ్యత అని, రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. మురికి కాలువల నిర్మాణం లేకపోవడం వల్ల దోమలు, పందుల వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్నారని వివరించారు.పల్లెలు బాగుంటే దేశాలు బాగుంటాయని సామెతను గుర్తుచేస్తూ, చెదురుపల్లి గ్రామంపై ప్రభుత్వం దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమస్యలపై స్పందించి, గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో పాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ సమస్యలపై ఈ వినతి స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.